



సుపరిపాలనకు అండగా నిలవండి

- హోం మంత్రి తానేటి వనిత
- ఆరికిరేవులలో వనిత, సమిశ్రగూడెంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గడప గడపకూ..

కొవ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనను ఆశీర్వదించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ప్రజలను కోరారు. మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో రెండో రోజు ఆదివారం రాత్రి ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మల్లిపూడి వెంకట్రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, స్థానిక నాయకులు చావా దామోదరరావు, మల్లిపూడి రాజేష్, యనమదల సూరిబాబు, రంబాల అన్నవరం, మల్లిపూడి శ్రీనివాస్, కొలూరి నరేష్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, అల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆరికరేవులలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి వనిత



సమిశ్రగూడెంలో మహిళకు బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన

నిడదవోలు రూరల్: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆదర్శ పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని సమిశ్రగూడెం-1 సచివాలయం పరిధిలో సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నాలుగో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించామన్నారు. బాబుకే గ్యారెంటీ లేదని, ఆయన ఇంకేం రాష్ట్ర ప్రజలకు గ్యారెంటీ ఇస్తాడని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెబితే ఏ పథకమూ గుర్తు రాదని, కేవలం వెన్నుపోటు ఒక్కటే గుర్తుకొస్తుందని విమర్శించారు. అనంతరం వైఎస్సార్ కాలనీ వాసుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బాబూ జగ్జీవన్‌రామ్, మదర్ థెరిసా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝాన్సీరాణి, వైఎస్సార్ సీపీ నాయకులు కస్తూరి సాగర్, దేశాబత్తుల నాగు, వడల అంబేడ్కర్, గెడ్డం రవీంద్ర, ఆరుగొలను రమేష్, కొల్లి రాజు, రహీమ్, నజీరుద్దీన్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రకాశరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కేంద్ర పథకాల నూరు శాతం అమలుకే..

- వికసిత్ భారత్ సంకల్పయాత్ర
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివనాగరాజు

నల్లజర్ల: కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నూరు శాతం చేరే లక్ష్యంతో కేంద్రం ప్రత్యేకంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర మిషన్ ప్రారంభించినట్టు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వికసిత్ భారత్ యాత్ర జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు శెట్టిపల్లి శివనాగరాజు అన్నారు. పోతవరంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సంకల్ప యాత్ర ఆదివారం నుంచి జనవరి 26 వరకూ జరుగుతుందన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్రం వివిధ పథకాలు అమలు చేస్తోందని ఆయనన్నారు. అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరారు. పల్లెల్లో ఈ కార్యక్రమం ప్రారంభ సమయంలో ప్రధాని ప్రసంగం, కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించే ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లు సత్యనారాయణ, ధార్మిక సెల్ జిల్లా నాయకులు హెచ్.సతీష్‌శర్మ, గన్నమనేని సురేష్‌బాబు, అత్తింటి సతీష్, అడబాల ధనలక్ష్మి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.







































